# పేదల ఉసురు తగిలితే నామరూపాలు ఉండవు

## - కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న మోదీ సర్కార్ - రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే నోరు మెదపని జగన్ - ప్రచార బేరి సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయాదవ్

కదిరి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

పేదల ఉసురు తగిలితే నామరూపాలు ఉండవని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పుటాగుల 31, 32 వార్డుల్లో ప్రచార బేరి కార్యక్రమాన్ని నిర్వహజంచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వె ళ్లి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. వాటికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి పార్టీ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. మోడీ పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని విమర్శలు గుప్పించారు. అప్పులు ఆంధ్రులకు.. ఆస్తులు అంబానీలకు కట్టబెట్టి సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తూ ప్రజా సమ్యలను పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమ యంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రగల్బాలు పలికిన నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని విస్మరించారని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని, రైల్వేజోన్, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఏందని ప్రశ్నించారు. రాష్ట్రానికి అన్యా యం జరుగు తున్న ముఖ్యమం త్రి వైఎస్ జగన్ ఎందుకు నోరు మెదప డం లేదని ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లోపూర్తి వైఫల్యం చెందారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పూర్తి స్థాయిలో ఖండిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్దయర్శి కదిరప్ప, నాయకులు లియాఖత్, మధునాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచార బేరిలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయాదవ్

# క్యాలిగ్రఫీ చేతిరాత పోటీల్లో సత్తా చాటిన వశిష్ట విద్యార్థులు

## - జాతీయస్థాయి పోటీల్లో 3వ ర్యాంకు సాధించిన నాగవేణి

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : ఆలిండియా గ్రాఫాలజీ అసోషియేషన్ న్యూఢిల్లీ సంస్థ జనవరి 23వ తేదీన జాతీయస్థాయి క్యాలిగ్రఫీ నిర్వహించిన చేతిరాత పోటీల్లో స్థానిక వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వశిష్ట పాఠశాలలో సోమవారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పిట్టా శివశంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జయసింహారెడ్డిలు మాట్లా డుతూ 1వ తరగతి నుండి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, టీచర్‌ట్రైనింగ్ పూర్తిచే సిన దాదాపు 60 లక్షల మంది ఆన్‌లైన్ ద్వారా క్యాలిగ్రఫీ చేతిరాత పోటీల్లో పాల్గొన్నారన్నారు.

తమ పాఠశాల నుంచి 122 మంది విద్యార్థులు చేతిరాత పోటీలకు హాజరయ్యారన్నారు. 60 లక్షల మందిలో బి నాగవేణి 10వ తరగతి విద్యార్థిని జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు సాధించి విజ యవాడ జిల్లా కలెక్టర్ చేతులమీదుగా స్టేట్ ఎక్స్‌లెన్స్ హ్యాండ్‌రైటింగ్ అవార్డు అందు కోవడం తమ పాఠశాలకు గర్వకారణం అన్నారు. అదేవిధంగా 7వ తరగతి విద్యార్థిని యం సౌమ్యా రెడ్డి సౌత్ ఇండియా హ్యాండ్ రైటింగ్ వైస్ చాంపియన్‌షిఫ్ సాధించడమే కాక 122 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రశంశా ప్రతాలు అందుకున్నారు. చేతిరాత పోటీల్లో తమ పాఠశాల నుంచి 3వ ర్యాంకు సాధించడం, పోటీల్లో పాల్గొన విద్యా ర్థులం దరికి ప్రశంశా పత్రాలు అందుకోవడం పట్ల విద్యా ర్థులకు అభినందనలు తెలియ చేస్తున్నా మన్నారు. చేతిరాత పోటీల్లో సత్తాచాటేందుకు సహకరించిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవా దాలు తెలియచేస్తున్నామన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.



3వ ర్యాంకు సాధించిన నాగవేణి

# స్మశాన వాటికలో వ్యర్థాలను తొలగించాలి-బిజేపి



తహశీల్దార్ వినతిపత్రం ఇస్తున్న బిజెపి నాయకులు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని కదిరి–హిందూపురం ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న హిందూ స్మశాన వాటికలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాని సోమవారం బిజెపి ఆధ్వర్యంలో తహశీల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రం అందచేశారు. బిజెపి నాయకులు రంగారెడ్డి, వెంకటరమణప్ప, రమణయ్య, కిష్టయ్య, నాగప్ప, ఉత్తమ రెడ్డి, హరిక్రిష్ణ తదితరులు మాట్లాడుతూ స్మశాన వాటికలో చికెన్ వ్యర్థాలు, చుట్టపక్కల ఉన్న షాపుల వ్యర్థాలు, బ్రాంది షాపులోని అట్టలు వేయడంతో చుట్టుపక్కల నివాసం ఉంటున్న ప్రజలు ముక్కుపుటాలు మూసుకుపో తున్నాయన్నారు. ఎవరైనా మృతి చెందితే పూడ్చడానికి వీల్లేకుండా స్మశాన వాటిక మొత్తం చెత్తతో నిండిపోయిం దన్నా రు. సంబంధిత పంచాయితీ అధికారులకు తెలియచేసినా పట్టికోలేదని స్మశాన వాటికను శుభ్రం చేసి చుట్టూ ప్రహరీగోడ నిర్మించాలని తహశీల్దార్‌కు ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హౌసింగ్ లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు - ఎంపిడిఓ పోలప్ప

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : హౌసింగ్ లబ్దిదారుల వద్ద సిమెంట్, బిల్లుల మంజూరుకు అధికారుల, సిబ్బంది, వాలంటీర్లు డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపిడీఓ పోలప్ప హెచ్చరికలు జారీ చేశారు. గ్రామ సచివాలయాలలో హౌసింగ్ లబ్దిదారుల ఎంపిక, సిమెంట్ పంపిణీ చేయుటకు కొంత మంది డబ్బులు అడుగుతున్నట్లు లబ్దిదారులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. సదరు విషయమై ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి తెలియచేడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే, ఎంపిడీఓ ఆదేశాలను ఎవరైనా అతిక్రమించి వసూల్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎంపిడీఓ పేర్కొన్నారు.

## ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన ఎంపిడిఓ

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : ఉపాధి కూలీలకు వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు ఉపాధి సిబ్బందికి ఎంపిడీఓ పోలప్ప సోమవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లును పంపిణీ చేశారు. ఎంపిడీఓ కార్యాలయంలో మండలానికి కేటాయించిన ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏపిఓ సోమశేఖర్‌రెడ్డికి అందచే శారు. ఉపాధి పనులు చేసే చోట అందుబాటులో ఉంచాలన్నారు. ఎ ఒక్కరూ వడదబ్బకు గురికాకుండా ప్రభుత్వం ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న ఎంపిడీఓ

# ఘనంగా జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం

యల్లనూరు, ఏప్రిల్ 24,ప్రభాతవార్త: మండలంలోని తిరుమలాపురం గ్రామంలోని పంచాయతీ కార్యలయంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దానోత్సవాన్ని సర్పంచ్ రామంజులరెడ్డి అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 1993 ఏప్రిల్ 24 నుండి ప్రథమంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని జరుపుకోవడం వస్తుందన్నిరు, గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతీప్రాచీన పాలన వేవస్తే గ్రామ పంచాయతీ వ్యవస్థా అని అన్నారు. గ్రామ పంచాయితి వేవస్థాలు ద్వారా గ్రామ స్వరాజ్యం లబిస్తుంది అని సువిశాల దేశానికి పల్లేలు పట్టు కోమ్మలని గాందీజీ కన్న కలలు మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారి పరిపాలన వికేంద్రీకరణ చేసి నీరుపించారని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

# మీ అభిమానం ఓటుగా వేసి ఆశీర్వదించండి

## - కేఆర్‌పీపీ నగర అభ్యర్థి గాలి లక్ష్మిఅరుణ



రేణుకా నగర్‌లో ఓటర్లను అభ్యర్థిస్తున్న గాలి లక్ష్మిఅరుణ

బళ్లారి, ఏప్రిల్24, ప్రభాతవార్త ; బళ్లారి సిటీ క్షేత్రం కేఆర్‌పీపీ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి సతీమణి గాలి లక్ష్మిఅరుణ నగరంలో మెరుపు సంచారం జరిపి ఓట్ల అభ్యర్థన చేశారు. స్థానిక 1వ వార్డు పరిధిలోని తాళూరు రోడ్డులో గల రేణుకానగర్ పదో క్రాస్ నుంచి 20వ క్రాస్ వరకు ప్రతి వీధిలోనూ గడపగడపకు వెళ్లి తనకు ఓటు వేయాలని, మీ అభిమానాన్ని ఓటుగా పరివర్తించి, ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంలో పలువురు మహిళలు తమకు ఇళ్ల పట్టాలు లేవని, అద్దె ఇళ్లల్లో, గుడిసెల్లో కాపురం చేస్తున్నామని, పక్కా ఇళ్ల పట్టాలు మంజూరుహామీ ఇస్తే ఓటు వేస్తామని చెప్పగా, తప్పకుండా మీకు ఇళ్ల పట్టాలిప్పిస్తామని చెప్పారు. హరిశ్చంద్రనగర్‌లోని మహిళలు గాలి లక్ష్మిఅరుణకు ఆప్యాయంగా స్వాగతం పలికి మనసారా నవ్వుతూ పలకరించారు. ఈ సందర్భంలో కేఆర్‌పీపీ పార్టీకి చెందిన నాయకులు మల్లికార్జున ఆచార్, ప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి, వాసు, రాము, వన్నూరుస్వామి, నాగవేణి, హర్షియా, అంజలి, భాను, అక్కమహాదేవి, రూప, రాజజేశ్వరి, పుష్పావతి, ఇషాక్ తదితర వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పంఛాయతీ రాజ్ దినోత్సవం



పంఛాయతీ కార్యదర్శులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంపిపి

నంబులపూలకుంట, ఏప్రెల్ 24, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపి డిఓ కార్యాలయంలో సోమవారం పంఛాయతీ రాజ్ దినోత్స వాన్ని మండల ఎంపిపి ఈటె రాము అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా జాతిపిత, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ పంఛాయతీలలో సర్పంచ్‌లు ఎన్నో వ్యయప్రయాసలతో గ్రామాలలో ఎటువంటి సమస్యలు తెలత్తకుండా పాలన సాగిస్తున్నారన్నారు. అనంతరం పలువురు సర్పంచ్‌లకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆదినారాయణ, ఈఓఆర్‌డి మనోహర్, పంఛాయతీ కార్యదర్శులు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పంఛాయతీరాజ్ దినోత్సవం



గ్రామ కార్యదర్శి బాషాకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎంపిపి

గాండ్లపెంట, ఏప్రెల్ 24, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపి డిఓ కార్యాలయంలో సోమవారం జాతీయ పంఛాయతీ రాజ్ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి తాతం జగన్‌మోహన్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటుచేశారు. సమావేశంలో ఎంపిపి జగన్‌మో హన్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయాల ఏర్పాటుతో నేడు గ్రామపంఛాయతీలలో మౌలిక సధుపా యాలు కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా గ్రామ పంఛాయతీలను అభివృద్ది దిశగా ముందుకు తీసుకెళ్ళ డానికి బాగా కృషి చేసిన గ్రామ కార్యదర్శులకు, సచివా లయ సిబ్బందికి ఎంపిపి తాతం జగన్‌మోహన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపికైన ఉత్తమ గ్రామ కార్యద ర్శులకు ప్రశం సాపత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో ఈఓఆర్‌డి సునీత, గ్రామ కార్యదర్శులు మహ్మద్‌బాషా, శంకర్, రవి, భవాని, సర్పం చ్‌లు రహమత్, రవినాయక్, వైసిపి నాయ కులు ప్రతాప్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైస్సాఆర్ బీమా సాయం రాకుండా చేశారంటూ... మృతదేహంతో మండల పరిషత్ కార్యాలయం ముట్టడి..!

## - ఆసుపత్రి నుండి మృతదేహాన్ని వైకుంఠ రథంలో తీసుకొచ్చి పెద్దఎత్తున ఆందోళన - న్యాయం చేయాలంటే కుటుంబ సభ్యులు, బంధువులు ఆటోడ్రైవర్ల డిమాండ్ - సచివాలయాలు, వాలంటీర్లు ఉండీ మాకు అన్యాయం చేశారని ఆగ్రహం - ఎంపీడీఓ జోక్యంతో దాతలచే మృతుని కుటుంబానికి రూ.20వేలు సాయం అందజేత



రోడ్డు ప్రమాద మృతుడు బోయ తిమ్మప్ప మృతదేహంవున్న వైకుంఠ రథంతో మండల పరిషత్ కార్యాలయంవద్ద కుటుంబ సభ్యులు, బంధువులు, ఆటో డ్రైవర్ల ఆందోళన దృశ్యం.



ప్రధాన రహదారిపై మృతదేహం అడ్డుపెట్టగా నిలువరిస్తున్న పోలీసులు



అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ పి.చంద్రమౌళి



మండల పరిషత్ కార్యాలయ ంవద్ద అధికారులు, ప్రజాప్రతి నిధులను చుట్టుముట్టిన ఆందోళనకారులు

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

సచివాలయ అధికారులు, వాలంటీర్ నిర్లక్ష్యం కారణంగా మృతునికి వైఎ స్సార్ బీమా సాయం దక్కకుండా పోయిందని కుటుంబ పెద్దదిక్కును కోల్పో యిన రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబం ఇక ఎలా బతకాలని న్యాయం చేయాలంటూ ఆదివారం కొట్టాలపల్లి గ్రామంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంతో మృతి చెందిన ఆటో డ్రైవర్ బోయ తిమ్మప్ప మృతదేహంతో అతని కుటుంబ సభ్యులు, బంధువులు, తోటి ఆటో డ్రైవర్లు సోమవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడించారు. ప్రభుత్వాసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం వైకుంఠ రథంలో మృతదేహాన్ని మండల పరిషత్ కార్యాలయంవద్దకు తీసుకొచ్చి ఆందోళన నిర్వహించారు. కేవలం పట్టణంలోని 5వ సచివాలయం అధికారు లు, వాలంటీర్ నిర్లక్ష్యం కారణంగా వైఎస్సార్ బీమా మ్యాపింగ్ జరుగక నేడు మృతుని కుటుంబం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని బీమా సాయం వర్తింప జేయాలని డిమాండ్ చేస్తూ అక్కడే బైటాయించారు. పలువురు మండల కార్యాలయంలోకి దూసుకెళ్లి ఎంపీడీఓ బయటకు రావాలని పట్టుబట్టారు. అయినా ఎలాంటి స్పందన లేకపోవడంతో మృతదేహాన్ని కార్యాయం ముందు ప్రధాన రోడ్డుకు అడ్డంగా పెట్టి ఆందో ళనకు పూనుకోగా సీఐ వి.హరినాథ్ సిబ్బందితో అక్కడికి చేరుకొని వారిని అడ్డుకున్నారు. దీంతో మృతదే హాన్ని మండల పరిషత్ కార్యాలయానికి తీసుకొచ్చి ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ మృతుడు బోయ తిమ్మప్పకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని వారు చిన్నవారని ప్రధాన పోషకుడు రోడ్డు ప్రమా దంలో మృతి చెందగా కుటుంబా నికి ఎలాంటి ఆసరా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలోనే ఎంపీడీఓ పి.చంద్రమౌళి స్థానిక ప్రజాప్రతినిధులు ఆందోళనకారులతో చర్చించడానికి బయటకు రాగా కార్యా లయంవద్ద వారిని చుట్టుముట్టి న్యాయం చేసేంతవరకు కదిలేదిలేదని భీష్మిం చారు. దీంతో వైసీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి ద్వారా 10వేల రూపా యల ను మండల వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, మరో 10వేల రూపాయలను రేణిమాకులపల్లి సర్పంచ్ బోయ రామాం జినేయులు, వ్యాసాపురం వైసీపీ నాయకులు బోయ ఉలిగప్పలు అం త్యక్రి యల నిమిత్తం ఆర్థిక సాయం మృతుని కుటుంబీకులకు ఎంపీడీఓ ద్వారా అందజేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి తప్పక మృతునికి కుటుంబానికి సాయం అందేలా చూస్తామని భరోసా ఇవ్వడంతో ఆందోళన విరమించి మృత దే హాన్ని అంత్యక్రియల నిమిత్తం తరలించారు. ఇదిలా వుండగా వైఎస్సార్ బీమా మ్యాపింగ్ గత 2022 జూన్‌లో నెలరోజులపాటు కొనసాగిందని ఆ సమయంలో రాజకీయ కారణాలతో సదరు క్లస్టర్ వాలంటీర్ మేకల శివను తొలగించిన క్రమంలో మ్యాపింగ్ పూర్తికాలేదని అధికారుల ద్వారా తెలిసింది.

# 23వ వార్డులో నారా భరత్‌రెడ్డి విస్తృత ప్రచారం

బళ్లారి, ఏప్రిల్24, ప్రభాతవార్త ; బళ్లారి సిటీ అసెంబ్లీ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థి, యువ నాయకుడు నారా భరత్‌రెడ్డి సోమవారం కూడా విస్తృతంగా ప్రచారం చేపట్టారు. 23వ వార్డు నాగప్పకట్ట ప్రాంతంలో పాదయాత్ర ద్వారా ఇంటింటికి వెళ్లి ఓటర్‌లను కలుసుకొని మహిళలతో ఆప్యాయంగా మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని, మీ సొంతబిడ్డలా నన్ను చూసుకోవాలని, నిరంతరం మీసేవలోనే ఉండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఇదే సందర్భంలో స్థానికులు సైతం భరత్‌రెడ్డితో మాట కలిపి తప్పకుండా ఓటు వేసి గెలిపిస్తామని చెప్పారు. గత వారం రోజులుగా నారా భరత్‌రెడ్డి క్షేత్రం పరిధిలో ప్రచారం జరుపుతున్నా కాంగ్రెస్‌కు చెందిన నగరపాలికె కార్పొరేటర్లు, స్థానిక కాంగ్రెస్ నాయకులు నారా భరత్‌రెడ్డి తరపున ప్రచారం చేసేందుకు ఒకేచోట పాల్గొనడంతో పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపినట్లయ్యింది. ఇదే సందర్భంలో నాగప్ప కట్ట ప్రాంతంలో కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయాన్ని భరత్‌రెడ్డి ప్రారంభించారు. ఇదే సందర్భంలో స్థానిక కార్యకర్తలతో తన గెలుపుపై చర్చ జరిపి, ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొనేలా చూడాలని నాయకులకు భరత్‌రెడ్డి సూచించారు.



23వ వార్డులో మహిళలతో అభివాదం చేస్తూ ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్న నారా భరత్‌రెడ్డి

# 28న బళ్లారికి రాహుల్‌గాంధీ రాక

## - జోడోయాత్ర అనంతరం బళ్లారికి ఎన్నికల ప్రచార రోడ్‌షోకు వస్తున్న రాహుల్‌గాంధీ

బళ్లారి, ఏప్రిల్24, ప్రభాతవార్త ; ఈనెల 28వ తేదీన బళ్లారికి ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీ రానున్నట్లు బళ్లారి రూరల్ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బి.నాగేంద్ర తెలిపారు. సోమవారంనాడు రూరల్ క్షేత్రంలోని కారేకల్, కె.వీరాపుర, డి.కాగల్లు, పీడీహళ్లి, శిడిగినమొల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన కర్నాటక రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమ కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్‌గాంధీ ఈనెల 28వ తేదీన సాయంత్రం 5 గంటలకు బళ్లారికి చేరుకుంటారు. నగరంలో రూరల్‌క్షేత్రం పరిధిలోని కౌల్‌బజార్ ప్రముఖ రోడ్లపై రోడ్‌షో జరిపి నగరంలోని మోతీ సర్కిల్‌లో సార్వజనికులను ఉద్దేశించి ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

రాహుల్‌గాంధీ రానున్న సందర్భంలో పార్టీ సీనియర్ నాయకులు సైతం బెంగళూరు నుంచి రానున్నట్లు తెలిపిన ఆయన, కేపీసీసీ అధ్యక్షుడు డి.కె.శివకుమార్, మాజీ సీఎం సిద్ధరామయ్య జిల్లాలోని ఐదు అసెంబ్లీ క్షేత్రా ల కాంగ్రెస్ అభ్యర్థులు, నాయకులు, వేలాది సంఖ్యలో కార్యకర్తలు పాల్గొం టారని తెలిపారు. రాహుల్‌గాంధీ రోడ్‌షోతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహ ంతో పాటు ఎన్నికల్లో బళ్లారి సిటీ, బళ్లారి రూరల్ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. భారత్‌జోడో యాత్ర అనంతరం స్వల్ప వ్యవధిలోనే బళ్లారి నగరానికి రాహుల్‌గాంధీ వస్తుండడం తమ కాంగ్రెస్ పార్టీలో నూతనోత్తేజం వచ్చినట్లు తెలిపిన ఆయన, రాహుల్‌గాంధీ రోడ్‌షోను జయప్రదం చేసేందుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.





మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర, ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీ

# అసాంఘీక కార్యక్రమాలకు అడ్డా..

## - ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాల మైదానంలో మందుబాబుల వీరాంగం - రాత్రివేల పుష్టిగా తాగుతూ అక్కడే పడేస్తున్న సీసాలు - భయాందోళనలో పాదచారులు, విద్యార్థులు - పట్టించుకోని పోలీసులు, విద్యాశాఖ అధికారులు



మైదానంలో చల్లా చెదురుగా పడేసిన మద్యం సీసాలు



పగలగొట్టిన మద్యం సీసాలు

కదిరి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

విద్యాలయాల్లో వసతుల కల్పన, ఉత్తమ బోధన మాటలు ఎలా ఉన్నా అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా ఉన్నాయి. పాఠశాల, కళాశాల మైదానంలో మద్యం సీసాలు, నీటి బాటిళ్లతో తాగి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులతో దర్శనమిస్తున్నాయి. దేవాలయాల్లా భావించే విద్యాలయాల్లో మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నా అడ్డుకునే వాడే లేదని పాదచారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల మైదానంలో కొంత కాలంగా అసాంఘీక కార్యక్రమాలు ఎదేచ్ఛగా సాగుతున్నాయి. సాయంత్రం 6.30గంటల తరువాత మందుబాబులు వీరాంగం సృష్టిస్తూ మద్యం సేవిస్తూ అక్కడే సీసాలను పగలగొడుతున్నారు. సమీపంలో మద్యం కొనుగోలు చేసుకుని వచ్చి పొద్దుపోయే వరకు ఇష్టానుసారంగా మద్యం సేవిస్తూ అలజడులు సృష్టిస్తున్నారు. పాఠశాల, కళాశాల మైదానం, మద్యం సీసాలు, గ్లాసులతో దర్శనమిస్తున్నాయి. మద్యం సీసాలను పగలగొట్టడంతో పాదచారులు, క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అవస్థలు పడుతున్నారు. మైదానంలో మద్యం సీసాలు, తాగిన గ్లాసులు ఉన్నా పోలీసులు, విద్యాశాఖ అధికారులు మౌనంగా ఉంటున్నారే తప్పా మద్యం సేవిస్తున్న వారిని ప్రశ్నించక పోగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల విమర్శలకు తావిస్తోంది.

**పట్టించుకోని పోలీసులు, విద్యాశాఖ అధికారులు :**

పట్టణ నడిబొడ్డున ప్రభుత్వ కళాశాల, పాఠశాల మైదానం అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా ఉన్నప్పటికీ పోలీసు శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మైదానంలో కొంత మంది పాదచారులను ఈ విషయంపై అడగగా రోజురోజుకి మందుబాబుల ఆగడాలు స్మృతి మించిపోయాయని, ఇష్టాను సారంగా మద్యం సేవించి సీసాలను పగలగొడు తుండటంతో నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఇప్పటికైనా పోలీసుశాఖ అధికారులు స్పందించి మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని పలువురు తెలుపుతున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం


ర్యాలి నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

బత్తలపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : గ్రామాలలో పరిశరాలను పరిశుభ్రంగా వుంచుకుంటే ప్రాణాంతక వ్యాధులు దరిచేరవని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణ తేజశ్రీ అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్బంగా మలేరియా గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. ఇంటి పరిశరాలను శుభ్రంగా వుంచుకోవాలన్నారు. ముఖ్యంగా దోమలవ్యాప్తికి కారకాలైనమురుగునీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే తప్పక పాటించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాజశేఖర్, సూపర్‌వైజర్లు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు


విలేకర్లతో మాట్లోడుతున్న ఎస్ఐ

**బత్తలపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండలంలోని గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకళాపాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీహర్ష హెచ్చరిచారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలం ప్రశాంతంగా వుండాంటే అసాంఘిక కార్యకళాపాలు జరగకూడదన్నారు. ముఖ్యంగా గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్, కోళ్ల పందాలు, నాటు సారా తయారి, కర్నాటక మధ్యం అమ్మకం, రవాణా చేయడం, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి వాటి వలన కుటుంభాలు వీధిన పడతాయన్నారు. గ్రామాలలో శాంతిభద్రతల సమస్యలు, గొడవలు తలెత్తడం మొదలవుతాయన్నారు. వీటిని అరికట్టాలటే స్థానిక ఎస్ఐకు( 9440795833), గాని డయల్ 100కు గాని సమాచారమివ్వాలన్నారు. ఈవిషయాలపై ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు.

## విజిలెన్స్ దాడుల్లో 31 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

### -బియ్యం తరలిస్తున్న లగేజీ వాహనం సీజ్, ఇద్దరి అరెస్టు


పట్టుబడిన బియ్యం వాహనంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటరమణ, ఏఈ రాజశేఖర్, సీఎస్‌డీటీ రమేష్‌బాబు

ఉరవకొండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : పట్టణ శివారు రాయంపల్లి క్రాస్ జగనన్న కాలనీవద్ద మంగళవారం తెల్లవారుజామున విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్థానిక రెవిన్యూ అధికారులతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో కర్నాటకకు అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థకు (పీడీఎస్) చెందిన 68 సంచుల్లోని 31 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దాడులకు సంబంధించి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటరమణ, ఏఈ రాజశేఖర్, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ రమేష్‌బాబు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే.. బియ్యాన్ని కర్నాటకకు తరలించడానికి సిద్దం చేశారన్నా కచ్చితమైన సమాచారంతో అక్కడికి చేరుకొని అశోకా లేల్యాండ్ లగేజీ వాహనాన్ని (నంబర్ కేఏ64 4414) తనిఖీ చేయగా అందులో పీడీఎస్ బియ్యాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో బియ్యం యజమాని లత్తవరం తండాకు చెందిన వెంకటేష్‌నాయక్, పావగడ తాలుకా వసహల్లి గ్రామానికి చెందిన వాహనం డ్రైవర్ సురేష్‌నాయక్‌ను అరెస్టుచేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు వివరించారు.

## విద్యుత్ షాక్‌తో గొర్రెల కాపరి మృతి

### – గ్రామంలో విషాధఛాయలు

**అగళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండలంలోని ముకడాంపల్లి, గొల్లహట్టికి చెందిన సిద్దేష్ (32) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. మృతునికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ముకడాంపల్లి గొల్లహట్టికి చెందిన సిద్దేష్ రోజూ గొర్రలు కాస్తూ జీవనం సాగిస్తున్నారు. అదే విధంగా మంగళవారం సైతం గొర్రెలను తోలుకుని పొలాల్లోకి వెళ్లగా విద్యుత్‌వైరు తగిలి సిద్దేష్ షాక్‌కు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. చికిత్స కోసం రొళ్ల ఆసుపత్రికి తరలించగా సిద్దేష్ ఆసుపత్రిలోనే మృతి చెందారు. నిన్న రాత్రి చదురు మదురుగా వర్షాలు పడటంతో విద్యుత్ వైరు తగిలి షాక్ సర్క్యూట్ మాదిరి అయి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సిద్దేష్ మృతి పట్ల గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## నాగలమడక హోబిళిలో జేడిఎస్ పార్టీ అభ్యర్థికి విశేష ప్రజాదరణ


ఎన్నికలప్రచారంలో పాల్గొన్న జెడిఎస్ అభ్యర్థి కెఎం.తిమ్మరాయప్ప

పావగడ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని నాగలమడక హోబిలో మంగళవారం జేడిఎస్ పార్టీ అభ్యర్థి కె.ఎం.తిమ్మరాయప్ప తమ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వల్లూరు, తిరుమణి గ్రామ పంచాయితీలలోని గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా పార్టీ అభ్యర్థి కె.ఎం.తిమ్మరాయప్ప మాట్లాడుతూ.. పావగడ తాలూకా జెడిఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో అభివృద్ధి శూన్యమన్నారు. ఈ సారి రాష్ట్రంలో అత్యధిక స్థానాలను సాధజంచి జెడిఎస్ పార్టీ అధికారాన్ని చేపడుతుందని నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. తాలూకా సర్వతోముఖాభివృద్దికి కృషి చేస్తానన్నారు. జెడిఎస్ పార్టీ అధికారంలోకి వస్తే పంచరత్న యోజనలను అమలు చేస్తామని దీనితో పేద ప్రజలు అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి మెంబర్ చెన్నమల్లయ్య, పార్టీ తాలూకా అధ్యక్షులు బలరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోవింద్‌బాబు, తిరుమణి నల్లాని సురేంద్ర, శాంతి మెడికల్ దేవరాజ్, వల్లూరు గోవిందు, మంజునాథ్, నాని, గడ్డం తిమ్మరాజు, మను మహేష్, బ్రహ్మేంద్రకుమార్, గంగాధర్‌నాయుడు, మహిళా నాయకురాళ్లు శకుంతలబాయి, రంగమ్మ, అంబికా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యదర్శిగా వేణుగోపాల్

**అగళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** మండలంలోని అగళి, కోడిపల్లి, ఆర్‌జి హల్లి, నర్సాంబుది, అల్లికెర, ఇనగలూరు పంచాయితీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వేణుగోపాల్‌ను పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఉత్తమ కార్యదర్శిగా వేణుగోపాల్‌ను ఎంపిక చేసినట్లు ఎంపిడిఓ నరేంద్రకుమార్ తెలిపారు. ఆయా పంచాయితీలతోపాటు కార్యదర్శి సేవలను గుర్తించి ఉత్తమ కార్యదర్శిగా ఎంపిక చేశారు. 9 అంశాల్లో కార్యదర్శి పంచాయితీ పరిధిలో సేవలు అందించినట్లు తెలిపారు. విద్యుత్, మహిళా సాధికారత, పాలపంచాయితీ, మంచి పాలన, స్వపరిపాలన, సామాజిక భద్రత, నీటి సరఫరా, ఆరోగ్య పంచాయితీ తదితర విషయాల్లో మంచి సేవలు అందించినందుకు గాను ఉత్తమ కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఉత్తమ కార్యదర్శి ఎంపికపై హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్రాభివృద్ధే జగనన్న లక్ష్యం

### - 2024 వైసిపిని బారి మెజార్టీతో గెలిపించండి
### - గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల



గోరంట్ల,ఏప్రిల్ 25,ప్రభాతవార్త: రాష్ట్రాభివృద్ధి,ప్రజా సంక్షేమం వే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అదాంచాలన్న లక్ష్యంతో జగనన్న ముందుకు వెళతున్నారని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని వడిగేపల్లి పంచాయితీలో బోయలపల్లి,బి.ఎస్.తాండా,బత్తలపల్లి తాండా, గొల్లపల్లి గ్రామాలలో మంగళవారం మండల వైస్ ఎంపిపి నాగభూషనరెడ్డి ఆధ్వర్యంలో పెనుగొండ నియోజకర్గం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారా యణ ఆధ్య క్షతన గడప గడప కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా మహిళలు బారి ఎత్తున దప్పులతో చిందులు తొక్కుతూ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణకు దుశ్శాలవాతో పూలమాలతో సత్కరిస్తూ, మంగళహార తులతో స్వాగతం పలికారు.ప్రతి గ్రామంలో ఇంటింటికి వేళ్లి నవరత్నాలు పథకాల పత్రాలను అందజేశారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోన్నారని,అదే వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు వాలంటీర్ల ద్వారా ఏ ఇబ్బంది లేకుండ నేరుగా ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అంతుతున్నా యని,2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరొక్కసారి అవకాశం కల్పివచాలని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ న్నామని,ప్రభుద్వం అందిస్తున్న సంక్షేమ పథ కాల అమలు తీరును ఎలాఉంది అని అడిగి తెలుసుకున్నారు.కులం, మతం, వర్గం,పార్టీలకు అతీతంగా అర్హత ప్రమాణికంగా జగన్మోహన్‌రెడ్డి ప్రహుత్వం ముందుకెళ్తుదని వాటన్నింటినీ చూడలేని పచ్చపార్టీ, పచ్చమీడియా జగనన్నపై లేనిపోని అభాండాలతో బురదజల్లే కార్యక్రమం చేస్తున్నాయని, ఎన్నికల్లో మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా నవరత్నాలు అందించామన్నారు, ఈ కార్యక్రమ ంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి,సచివాలం మండల కన్వీనర్ నరసింహారెడ్డి (సమర), ఎంపీపీ ప్రమీల మూర్తి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ నూర్ మహమ్మద్, జడ్పికోఅప్సన్ డాక్టర్ బాషా,మాజీ ఎపి ఎస్జీఓ ఉపిధ్యక్షుడు సుబ్బారెడ్డి, అశ్వర్థరెడ్డి,ఆంజనేయలు,శ్రీరాములు,ఆది,గంగప్ప,వినోద్ కుమార్, రామాంజనేయరెడ్డి,అస్వర్థరెడ్డి,శంకరప్ప,నరసింహారెడ్డి,మైలారప్ప,మరియు మండల అధికిరులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వడిగేపల్లి గ్రామ ప్రజలు గోరంట్ల మండల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్‌ఆర్ యంత్ర సేవా కేంద్రంలో ట్రాక్టర్లు

**అగళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతి ఆర్‌బికె కేంద్రంలోనూ వైఎస్‌ఆర్ సేవా కేంద్రం ద్వారా ట్రాక్టర్లతోపాటు వివిధ యంత్రాలను అందిస్తుందని ఏఓ శేఖర్‌నాయక్ తెలిపారు. మండలంలో 13 పంచాయితీలకుగాను కోడిపల్లి, పి.బ్యాడిగెర పంచాయితీల్లో ఈ ట్రాక్టర్లు పనిముట్లు లేవని మిగతా అన్ని పంచాయితీల్లోనూ రైతులతో సంఘాలను ఏర్పాటు చేసి పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతు గ్రూపులకు ట్రాక్టర్‌తోపాటు పరికరాలను 40శాతం సబ్సిడితో అందజేస్తామని, వీటివిలువ 15 లక్షలు అని తెలిపారు. పి.బ్యాడిగెర, కోడిపల్లి పంచాయితీలలో రైతులు గ్రూపులుగా ఏర్పడి ఈ నెల 29వ తేదిలోగా ఆర్‌బికెలలో సంప్రదిస్తే మిగతా రెండు పంచాయితీలకు కూడా ట్రాక్టర్లతోపాటు పనిముట్లను కూడా అందజేస్తామన్నారు. ఈ ట్రాక్టర్‌తో సరసమైన ధరలకు రైతులకు సాగు చేయిస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిఎం కిసాన్ సమ్మాన్ యోజన కింద ఇంకా మండలంలో 2400 మంది రైతులు 2వేలు పొందడం లేదని త్వరలో 13వ విడత పిఎం కిసాన్ పంపిణీ అవుతుందని తెలిపారు. వీరంతా ఇకెవైసి చేసుకోవడంతోపాటు ఆధార్ లింక్ చేసుకుంటే వారికి ఈ పిఎం కిసాన్ డబ్బులు జమా అవుతాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దాం - డాక్టర్ శివానంద


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అగళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : మలేరియా దినోత్సవం సందర్బంగా అగళి ప్రాథమిక కేంద్రం డాక్టర్ శివానంద ఆధ్వర్యంలో డాక్టర్ గాయత్రిలతో కలిసి ఆశావర్కర్లు, ఆరోగ్య సిబ్బంది అగళి పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దామని నినాదాలు చేశారు. మలేరియా ఆడ ఎనాపిలిస్ దోమ కుట్టడం వల్ల మలేరియా సోకుతుందని చలి జ్వరం అధికమై సోకిన వారు ఇబ్బందులు పడటంతోపాటు మృత్యువాత పడుతారని అందుకే మలేరియా లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. దోమ పుట్టుక, దోమ లేకుండా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేని పాటించాలని, దోమ తెరలు పాటించాలని, సాయంత్రం వేళల్లో వేపాకు పొగను వేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీచేసిన కలెక్టర్



**రొద్దం,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** రోద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కలిపి సచివాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. మొత్తం 37 మంది దర్భిణి స్రీలకు గాను 22 మందికి 10 నుంచి 10.9 గ్రాముల రక్త శాతము ఉన్నందున వారిని దానికి గల కారణాలను తెలుపుకొనుటకు రావడం జరిగింది.జిల్లా కలెక్టర్ గారు గర్భిణి స్రీలతో ముఖాముఖిగా మాట్లాడుతూ వారి జీవన విదానము వారికి గల సమస్యలను అడిగి తులుసుకున్నారు.వారు హిమోగ్లోబిన్ శతము పేరుగుదల కోరకు తప్పని సరిగా అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక విలువలు గల ఆహారాన్ని తప్పక భుజించాలని అలాగే అక్కడ దొరుకు వైఎస్ఆర్ కిట్టును తప్పక తీసుకోవాలని, గర్బవతి అయిన వేంటనే పేరు నమోదు చేయించుకొని తప్పని సరిగా ఆకోగ్య కేంద్రాలలో గర్భ పరీక్షలు చేయించుకోవాలని వైద్యుని సలహాలు చూచనలు పాటివచాలని,అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆకుకూరలు తప్పని సరిగా భుజించాలని తెలిచజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్య అధికారి ఎం.జగదీష్ బాబు,సూపర్వైజర్ వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి


ఇదేం కర్మ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు

**రొద్దం,ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** : సత్య సాయి జిల్లా స్థానిక పంచాయితీ పరిధి పాతర్ల పల్లి గ్రామంలో మంగళ వారం పెనుగొండ నియో జకవర్గం ఉపాధ్యక్షురాలు కే లీలావతి నాయకులు కే నాగరాజు,చల్లా శరత్, టీఎన్‌టియుసి మండల కన్వీనర్ మురళి, పి.పోతన్న,ఉప్పర రామక్రిష్ణ, కె.శివ, చాకలి హనుమంతు, ఉప్పర రామంజి తదితరులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాల గురించి క్షుణ్ణంగా వివరించి ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే స్టికర్‌లను ప్రదర్శించారు.

## అధిక ధరలకు పురుగుల మందులు, ఎరువుల విక్రయాలపై చర్యలు తీసుకోండి

### -జేడీఏను కోరిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మోలక బాల రామాంజినేయులు


జాయింట్ డైరెక్టర్ చంద్రనాయక్‌కు సమస్యలను వివరిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : వ్యవసాయశాఖ ఉరవకొండ సబ్ డివిజనల్‌లోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, గుంతకల్లు మండలా ల్లో అధికశాతం దుకాణాల్లో పురుగుల మందులు, ఎరువులు అధిక ధరలకు విక్రయించి రైతుల అవసరాలను దుకాణదారులు క్యాష్ చేసుకొంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రనాయక్‌ను ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మోలక బాల రామాంజినేయులు కోరారు. జేడీఏ మంగళవారం వజ్రకరూరు మండలానికి రాగా స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆయన్ను కలిసిన మోలక బాలరామాంజినేయులు రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. మండల వ్యవసాయాధికారులు ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాలను తనిఖీచేసి అధిక ధరలను నియంత్రించాల్సి ఉండగా సబ్ డివిజన్‌లో తనిఖీలు తూతూమంత్రంగా మాత్రమే జరుగుతున్నాయన్నారు. దీంతో రైతులు నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది రైతులకు వివిధ కారణాలతో పంటల బీమా రాలేదని పొరపాటు ఎక్కడ జరిగిందో తేల్చి నష్టపోయిన రైతులకు బీమా అందేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## ఎంఆర్‌పీఎస్ నాయకుల ముందస్తు అరెస్టు


అరెస్టు అయిన ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఉరవకొండ, ఏప్రిల్ 25 ప్రభాత వార్త : 26న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన సందర్బంగా ఎంఆర్‌పీఎస్ నాయకుల ను ఉరవకొండ పోలీసులు మంగళవా రం ముందస్తు అరెస్టు చేశారు. సీయం పర్యటనను అడ్డుకుంటామని ఎంఆర్‌పీఎస్ ముందుగా ప్రకటించిన క్రమంలో పోలీసులు ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు యం.రాజు, తాలుకా నాయకుడు యం.మల్లికార్జున తదితరులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సీయంపర్యటన ముగిసేంతవరకు స్టేషన్‌లోనేఉండాలని ఆంక్ష లుపెట్టడంపై నాయకులు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. అక్రమ అరెస్టులతో వర్గీకరణ ఉద్యమాన్ని అణచివేయలేరని సీయం గ్రహించాలన్నారు.

## హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారు

### - ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు : సాకే హరి


పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలిజేస్తున్న బాధితులు

**రామగిరి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** దారుణంగా హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీ కరించిన నింధితు లను అరెస్టు చేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. మంగళవారం రామగిరి పోలీస్ స్టేషన్‌కు హత్యకు గురైన బాధిత కుటుంబీకులతో కలిసి సంఘటనపై విచారణ జరపడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని సాకే హరి ప్రశ్నించారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. కంబదూరు మండలం రాళ్ల అనంతపురం గ్రామ యువకుడు బొమ్మే శంకర్(22) వాలెంటీర్‌గా పని చేస్తున్నాడు. రెండు నెలల క్రితం శంకర్‌ను కొంత మంది మద్యం మత్తులో రాడ్లుతో కొట్టి చంపి రోడ్డు పక్కనపడేసి ప్రమాదంగా చిత్రీకరించారన్నారు. ఇదీ ముమ్మాటికీ హత్యని తల్లి, దండ్రులు ఎస్పీకి స్పందనలో మొరపెట్టుకుని న్యాయం చయోలని వేడుకోవడం జరిగింది. పోలీసులుమాత్రం ఆరోపిస్తున్నవారిని నామ మాత్రం గా విచారణ చేయలేదని వాపోయారు. స్టేషన్‌లోని పోలీస్ నింధితులకు బంధుత్వం కారణంగా కేసును పక్కదోవ పట్టిస్తున్నాడని బాధజతులు ఉన్నతాధికారులకు చెప్పుకొన్న ఫలితం లేదన్నారు. అనుమానపు హత్యపై తిరిగి రీ పోస్టు మార్టం నిర్వహించాలని, అనుమతి కోరడం జరిగింది. పేదల ప్రాణాలకు రక్షణ లేదని కాపాడాల్సిన పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం అన్యాయమన్నారు. బొమ్మే శంకర్‌ను చంపిన నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల జేపసినాయకులు చెర్లోపల్లి లోకేష్, నరసింహులు, చిరంజీవి, పెద్దన్న, బాబు, బాధిత కుటుంబానికి చెందిన వారు పాల్గొన్నారు.

## మలేరియా....మహాడేంజరయా

### -అవగాహనతో నిర్మూలన-అనాఫిలిస్ దోమతో ప్రాణాంతకము-ముందస్తు జాగ్రత్తలే శ్రీకామరక్ష


ర్యాలినిర్వహిస్తున్న వైద్య సిబ్బంది.

**రోద్దం,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** నేడు ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం కావున రోద్దం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వూద్య అధికారి మరియు ఆకోగ్య సిబ్బంది గ్రామంలోని పురవీదుల గుండా మలేరియా నిర్మూలన దినోత్సవం స్లోగన్లు తెలియజేస్తూ ర్యాలీ నిక్వహించడం జరిగింది, అనంతరం డాక్టర్ మాట్లాడుతూ అనేక విషయాలు తెలియజేయడం జరిగింది. ఎంతో ప్రమాదకరమైన జ్వరం కేవలం అపరిశుభ్రత,అవగాహనలేమితోనే దస్తుంది.అనాఫిలిస్ అనే దోమకాటుతో ఈ జ్వరం స్కోఉతుంది.అందకే డెంగ్యూ తర్వాత మలేరియా జ్వరానికే అంతా గజగజ వణికిపోతారు.ఈ రెండు జ్వరాలు ఎక్కువగా వర్షకాలంలో ముప్పుతిప్పలు పెడతాయి.ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా ప్రభావం ఎక్కువగా ఉంటోంది.పరిసరాలను శుభ్రంగా ఉఏచుకుంటేనే మలేరియా జ్వరం దరాచేరదు.ఆ దిశగా ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం ఎంతో కీలకం అని తెలియజేశారు.

**నీరే అవాసం :** ప్లాస్మోడాయం జాతికి చేందిన రెండు రకాల క్రిముల వల్ల సోకుతుంది.వైవాక్స్(పీవీ)ఫాల్సీ(ఫీఎఫ్),వీటిలో రెండోరకం జ్వరం ప్రమాదకరం,చలి,వణుకుతో విపరీతమైన జ్వర ం వస్తుంది.వ్యాది నార్ధారణ వెంటనే చేసి చికిత్స అందిచకపోతే నెలల తరబడి బాధిస్తుంది.అనాఫాలస్ జాతి దోమ కాటులో మలేరియా జ్వరం వస్తుంది.రాత్రి 9 నుంచి వేకువ జామున 3 గంటల వరకు ఈ దోమ కుడుతుంది,ఈరకం దోమకు మంచి నీరే అవాసం.గర్భిణులు,చాన్నపిల్ల పై ఎక్కువ ప్రభ్వాం చూపిస్తుంది.

**లక్షణాలు ఇవీ :** చలి వణుకుతో విపతీతమైన జ్వరం వస్తుంది.తగ్గినట్లే కనిపించినా రెండు మూడు రోజులకు ఒకసారి మళ్లీ వస్తుంది.మూత్రం మందగించడం,కడుపులో నోప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వ్యాది సోకితే ప్లెట్‌లెట్స్ తగ్గిపోతాయి.కామర్లు పేరగడం,నిమోనియా, ఫిట్స్,మూత్రపిండాలు చెడిపోవడంతో పాటు రోగి స్పృహ కోల్పోతారు. మలేరాయాతో భాదపడుతున్న వారి రక్తం ఎకి ్కంచినా,అటువంటి వ్యక్తిని కుట్టిన దోమ ఇతరులను కుట్టినా వప్తుంది.

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రాబోతోంది

### -సీనియర్ నాయకులు పాల్తూరు ఆనందరాజు


విలేఖరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్తూరు ఆనందరాజు

ఉరవకొండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకు పూర్వ వైభవం రాబోతోందని ఆ పార్టీ సీనియర్ నాయకులు పాల్తూరు ఆనందరాజు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఏపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సాకే శంకర్‌ను నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆయన నాయకత్వంలో ఎస్సీల సమస్యలపై పోరాటాలు చేసి పరిష్కరించుకోవడానికి మార్గం సుగుమం అయిందన్నారు. కేంద్రంలో 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుంధుభి మ్రోగించడం ఖాయమని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.నవీన్‌కుమార్, బండి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే కొనసాగుతున్న ప్రత్యేక శిబిరం

### -ఆదర్శ పాఠశాలకు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేసిన వాలంటీర్లు


చిన్నముష్టూరు గ్రామంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు వెళ్లే మట్టిరోడ్డును మరమ్మతులు చేస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ఉరవకొండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రత్యేక శిబిరం కొనసాగుతోంది. కళాశాల ప్రిన్సిపాల్ కె.అష్రాప్ అలీ ఆధ్వర్యంలో శిబిరం 24వ తేదీన ప్రారంభంకాగా ఈనెల 30వ తేదీ వరకు కొనసాగనుంది. శిబిరంలో భాగంగా వాలంటీర్లు వివిధ సేవా, సామాజిక అవగాహన, మౌళిక వసుతల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వెంకటేష్ నాయక్ తెలిపారు. చిన్నముష్టూరులోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు వెళ్లే మట్టి రోడ్డులో ఏర్పడిన గుంతల్లో మట్టివేసి చదును చేసే కార్యక్రమం కొనసాగిందన్నారు. కళాశాల ట్రిపుల్ యియియి విభాగాధిపతి వై.సురేష్‌బాబు మాట్లాడుతూ దాదాపు 45 మంది వాలంటీర్లు ఈ ప్రత్యేక శిబిరంలో పాల్గొంటుండటం అభినందనీయమని వారం రోజులపాటు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సాధారణ శాఖాధిపతి ఎస్.అలీహాప్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## ద్వితీయ సెమిస్టర్ విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ

### -మంచి స్థాయికి ఎదగాలని పిలునిచ్చిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు


విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు కళాశాల ఆంగ్ల విభాగం సోమవారం ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేసింది. కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇవ్వడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యాబోధనలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చామని ప్రయోగాత్మక అధ్యాయన విధానాలను పాటిస్తున్నామన్నారు, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా॥కె.యం.రాజేష్ మాట్లాడుతూ కళాశాలలోని మౌళిక వసుతులను సక్రమంగా ఉపయోగించుకొని నైపుణ్యాభివృద్ధి చేసుకొని పోటీ ప్రపంచంలో మంచిస్థాయికి ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నాక్ కో ఆర్డినేటర్ డా॥కె.హనుమంతరెడ్డి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంలో భాగంగా విద్యార్థులకు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌ల ద్వారా వ్యక్తిగత వికాసం, ఉద్యోగ సమపార్జనపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అకాడమిక్ కో ఆర్డినేటర్ డా॥కె.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల అందించే స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.శివప్రసాద్, బి.రామాంజినేయులు, యు.సీతారామగుప్త తదితరులు పాల్గొన్నారు.

## పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

### - వేసవి దృష్ట్యా సమ్మర్ అలవెన్స్, మజ్జిగ పంపిణీ చేయాలి
### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యం.కృష్ణమూర్తి


ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యం.కృష్ణమూర్తి

ఉరవకొండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా సమ్మర్ అలవెన్సు ఇచ్చి, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచి, పనిముట్లు పంపిణీ చేసి, చేసిన పనికి వారం రోజుల్లోనే బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యం.కృష్ణమూర్తి డిమండ్ చేశారు. మంగళవారం ఆయన వజ్రకరూరు మండలం కడమలకుంట పంచాయతీలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పని ప్రదేశానికి వెళ్లి పరిశీలించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్బంగా యం.కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ కూలీలకు ఉపాధిహామీ చట్టం ఒక వరం లాంటిదని ఈ చట్టాన్ని నమ్ముకొని దాదాపు 4 లక్షల మందికిపైగా జీవిస్తున్నారన్నారు. ఇలాంటి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి పూనుకోవడం దారుణమన్నారు. కొత్త కొత్త నిబంధనలు తీసుకొచ్చి సమ్మర్ అలవెన్సులు, అదనపు వేతనాలు రద్దు చేసిందని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిహామీ కూలీలు, చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పాత పద్దతిలోనే కనీస సౌకర్యాలు కల్పించి పనిముట్లు అందించి పనులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు.

